Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 137 | హైదరాబాద్ | గురువారం 09 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# ఎట్టకేలకు శాంతి!

## రెండు వారాల పాటు కాల్పుల విరమణ

- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ అంగీకారం
- యుద్ధానికి ముగింపుపై త్వరలో చర్చలు
- రేపు ఇస్లామాబాద్‌లో ప్రతినిధుల భేటీ!
- యురేనియంను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్

-2లో

పశ్చిమాసియా కల్లోలానికి ఎట్టకేలకు తాత్కాలికంగా తెర పడింది. రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అమెరికా--ఇజ్రాయెల్, ఇరాన్ అంగీకరించాయి. కనీవిని ఎరగని దాడులతో ఇరాన్‌ను సర్వనాశనం చేసేస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ ముగిసేందుకు కేవలం 90 నిమిషాల ముందు ఈ మేరకు కీలక పరిణామం చోటుచేసుకుంది.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండున్నరేళ్లు కావొస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పని చేసిన నాయకులు పదవుల కోసం ఎదురుచూస్తునే ఉన్నారు. అదిగో.. ఇదిగో అంటూ ఊరించడం మినహా అధిష్ఠానం నామినేటెడ్ పోస్టులు మాత్రం భర్తీ చేయడం లేదు. రేపో మాపో పదవుల భర్తీ ఉంటుందన్న ప్రతిసారి ఏదో ఒక కారణంతో వాయిదా పడుతూనే ఉంది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఇప్పటికీ పదిసార్లు డెడ్ లైన్‌లు ప్రకటించినా పదవుల భర్తీ మాత్రం జరగడం లేదు.

# పదవుల కోసం పడిగాపులు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు.. వెయ్యి మందికి పోస్టులు ఇచ్చే అవకాశం

### ఇప్పటి వరకు 40 మందికే కార్పొరేషన్ పదవులు.. నిరాశ చెందుతున్న ఆశావహులు

### పోటీ ఎక్కువగా ఉండటం వల్లే.. తేల్చలేకపోతున్న అధిష్ఠానం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఆ మధ్య ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గాంధీ భవన్ వచ్చి పదవులను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించినా ప్రాసెస్ పరుగులు పెట్టడం లేదు. దీంతో పదవుల కోసం ఎదురుచూస్తున్న నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

**ఆశావహుల జాబితా తయారీ**

రాష్ట్రంలోని ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీకి అధిష్ఠానం, ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. పార్టీతో సమన్వయం చేసుకుంటూ ఆశావహుల జాబితాను రూపొందిస్తున్నట్లు సమాచారం. సామాజిక సమీకరణలు, ఏ పదవికి ఎవరు సరిపోతారు వంటి అంశాలను ఆయన నిశితంగా పరిశీస్తున్నారు. యువకులకు, మహిళలకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి శ్రమించిన వాళ్లకు పదవులు ఇవ్వాలని భావించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి పార్టీ పదవులు ఇవ్వాలని కూడా నిర్ణయించినట్లు సమాచారం.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు దాదాపు 40 మందిని కార్పొరేషన్ ఛైర్మన్లుగా నియమించింది. ఇక మిగతా పోస్టులను భర్తీ చేసేందుకు అనేక సార్లు కసరత్తు పూర్తి చేసి జాబితా కూడా సిద్ధం చేసింది. కార్పొరేషన్ ఛైర్మన్లు, కుల సంఘాల కార్పొరేషన్ల ఛైర్మన్లు, వివిధ ప్రభుత్వ సంస్థల డైరెక్టర్లు, మెంబర్లు లాంటి అన్ని పోస్టులను

- మిగతా 2వ పేజీలో



రుణయాప్ బకాయిల పేరుతో

# నయా మోసాలు

## అప్రమత్తంగా ఉండండి! నకిలీ కాల్స్‌కు భయపడొద్దు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి)

రుణయాప్‌ల బకాయిల పేరుతో కొత్త తరహా మోసాలకు నగర ప్రజలు గురవుతున్న ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేటు ఉద్యోగులు, చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని నకిలీ కాల్‌సెంటర్ల నుంచి బెదిరింపు ఫోన్‌కాల్స్ చేస్తున్నారు. ఈ కాల్స్ వల్ల సామాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. మోసగాళ్లు తాము రుణయాప్ సంస్థల ప్రతినిధులమని చెప్పుకుంటూ, అప్పు తీసుకున్నారని, గడువులోపు చెల్లించకపోతే బ్యాంకు ఖాతాలను సీజ్ చేస్తామని, ఖాతాలోని డబ్బును స్వయంగా జమ చేసుకుంటామని బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపులకు భయపడి ఒక ఉద్యోగి తన ఖాతాలోని డబ్బును వెంటనే విత్‌డ్రా చేసుకున్న ఘటన చోటుచేసుకోగా, మరో చిరు వ్యాపారి రూ.20 వేల వరకు చెల్లించి

- మిగతా 2వ పేజీలో



# ఎయిర్‌పోర్టుకు 3 నెలల్లో శంకుస్థాపన

-2లో

## ఆదిలాబాద్‌లో పెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం

- పరిశీలనలో కొత్తగూడెం ఎయిర్‌పోర్టు కూడా
- 17న ఆదిలాబాద్ భూముల పరిశీలనకు అధికారులు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

# జగిత్యాలలో బీఆర్ఎస్ ప్లీనరీ

## కేసీఆర్ సమక్షంలో పార్టీలోకి జీవన్‌రెడ్డి

- ఆహ్వానించనున్న కేటీఆర్
- ఇతర నేతలూ చేరే అవకాశం
- నేడో రేపు కార్యాచరణ
- మళ్లీ గుబాళించనున్న గులాబి

మాజీ మంత్రి సీనియర్ నేత జీవన్‌రెడ్డి గులాబీ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన బీఆర్ఎస్‌లో చేరనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి ఈ నెలలోనే కారెక్కనున్నట్లు సమాచారం.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

గులాబీ పార్టీలో తన చేరికకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అటు జీవన్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించనున్నారని సమాచారం. కేటీఆర్ ఆహ్వానించగానే జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. ఈ నెల 27న బీఆర్ఎస్ ప్లీనరీ నిర్వహించబోతోంది. ఈ ప్లీనరీకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కానుండగా, ఆయన సమక్షంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వారం రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లిన పార్టీ

-2వ పేజీలో





# 3 కంపెనీల నుంచి 110 కోట్లు

ఇలా సీఎస్ఆర్ నిధులు తోడైతే విద్యార్థులకు ప్రపంచస్థాయి నైపుణ్యం
కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజాతీర్పు)

కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఆయా కంపెనీలు చేస్తున్న వ్యయం 100% సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇప్పటికే రహేజా, రాంకీ గ్రూప్‌లు రూ.50 కోట్ల చొప్పున, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని సీఎం వెల్లడించారు. కార్పొరేట్ నిధుల వినియోగంపై వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ఆయన బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) నిధుల వినియోగంలో ఇప్పటివరకు సరైన విధానం లేనందున... తాము ఈ వ్యవహారాల కోసం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించామని తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని వారికి ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ... ఇలా దేనికైనా

-2వ పేజీలో



# అభివృద్ధికి పరస్పర సహకారం

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఘనా హైకమిషనర్

క్వాసి ఒబిరి-డాన్సోకు జ్ఞాపిక అందజేస్తున్న రేవంత్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో

# కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ భేటీ



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది.

-2లో

# పదవుల కోసం పడిగాపులు

(మొదటి పేజీ తరువాయి)

లెక్కిస్తే దాదాపు వెయ్యి మందికి అవకాశం ఇవ్వొచ్చని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. మరోవైపు మంత్రి పదవి ఆశించి భంగపడిన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు క్యాబినెట్ హోదాతో కీలకమైన కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతలను అప్పగించాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. ఇలా అందరి పేర్లతో జాబితా రెడీగా ఉన్నా..పదవుల భర్తీకి ప్రధాన అడ్డంకి కాంగ్రెస్ నేతలే అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రి పదవి ఆశించిన నేతలకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తామంటే వాళ్లు మంత్రి అయితేనే తీసుకుంటామని తేల్చి చెప్పడంతో కొన్ని పదవులు భర్తీ చేయకుండా ఆపేశారు. ఇక పార్టీలో కీలకంగా ఉన్న పలువురు యువ నేతలకు కార్పొరేషన్ ఛైర్మన్లు ఇస్తామంటే తమకి ఎమ్మెల్సీ కావాలని పట్టుపడుతున్నట్లు సమాచారం. ఇక కార్పొరేషన్ చైర్మన్ల భర్తీ కోసం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, డీసీసీ అధ్యక్షుడి మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని టాక్. పదవుల కోసం ఎమ్మెల్యే ఒక పేరు ప్రపోజ్ చేస్తే, మంత్రి మరో పేరును ప్రతిపాదిస్తున్నారు. ఇక డీసీసీ అధ్యక్షుడు మరో వ్యక్తిని బలపరచడంతో ఏకాభిప్రాయానికి కుదరట్లేదట. ఈ క్రమంలో నామినేటెడ్, ఇతర పదవులు భర్తీ చేయడం సవాల్‌గా మారిందని చెబుతున్నారు. పదవుల భర్తీ చేస్తే భంగపడిన వారి నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదనే చర్చ కూడా ఉంది. ఇక పలు చోట్ల ఎమ్మెల్యేలు, మంత్రులు, డీసీసీ అధ్యక్షులు కూడా పదవుల భర్తీ కోసం పట్టు పడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రతీసారి నామినేటెడ్ పోస్టుల నియామకం చివరి వరకు వచ్చి ఆగిపోతుందని హస్తం నేతలు చెబుతున్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ ప్లీనరీ

కేటీఆర్ బుధవారమే రాష్ట్రానికి చేరుకున్నారు. ఆయన పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసి జీవన్‌రెడ్డి చేరిక, ఈ నెల 27న నిర్వహించనున్న పార్టీ ప్లీనరీపై చర్చించనున్నారు. కేటీఆర్ స్వయంగా జీవన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఆ తర్వాత జరిగే ప్లీనరీలో జీవన్‌రెడ్డి బీఆర్ ఎస్‌లో చేరనున్నారు. ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో జీవన్‌రెడ్డి బలమైన నాయ కుడు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో సహా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆయనకు పట్టుంది. ఆయన బీఆర్ఎస్‌లో చేరడంతో పాటు ఆయనతో సహా మరికొంత మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసు కున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత అన్ని ప్రతి కూల ఫలితాలే ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు బలం చేకూరే అవకాశం ఉంది.

**సెక్రటరీ జనరల్ పోస్ట్:** జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే ఆయనకు పార్టీ సెక్రటరీ జనరల్ పోస్టు ఇస్తామని కేసీఆర్ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. సెక్రటరీ జనరల్ అంటే పార్టీ అధినేత తర్వాతి స్థానంగా భావిస్తారు. కేంద్ర స్థాయిలో చక్రం తిప్పే అవకాశం ఉంటుంది. ఈ మేరకు తన అనుచరులతో చర్చించిన జీవన్‌రెడ్డి అందరూ అంగీకరించటంతో మద్దతు దారులతో కలిసి గులాబీ కండు వా కప్పుకోవాలని జీవన్ రెడ్డి నిర్ణయించారు. కాగా.. జగిత్యాలలో నే సభ ఏర్పా టు చేస్తే.. అందులో తాను బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని జీవన్ తాజాగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. 40 ఏళ్ల సీనియార్టీ ఉండ టంతో.. ఆ విధంగా తనకు గౌరవం దక్కాలని కోరుకుంటున్నారు. దీంతో.. కేసీఆర్ పార్టీ ప్లీనరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించి.. అదే సభలో జీవన్ రెడ్డిని తమ పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా.. జీవన్ రెడ్డితో పాటుగా జిల్లాలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ లో చేరుతారని చెబుతున్నారు. జీవన్‌రెడ్డి చేరికతో రాష్ట్ర రాజకీయాలను తన వైపు తిప్పు కోవాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. జీవన్‌రెడ్డికి పార్టీ సెక్రటరీ జనరల్ పోస్టు ఇవ్వడం ద్వారా ఇలాంటి కీలక నేతలు వస్తే పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పకనే చెప్పాలనే ఉద్దేశంలో జీవన్‌రెడ్డి చేరికను మార్చుకోవాలని చూస్తోంది. అందుకే జగిత్యాలలో పార్టీ ప్లీనరీ పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇలా చేస్తే సీనియర్ నేత చేరికకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అధికార పార్టీపై విమర్శలు చేసేందుకు ఓ వేదిక కూడా దొరుకుతుందని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# అభివృద్ధికి పరస్పర సహకారం

హైదరాబాద్: పరస్పర సహకారంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశ హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో కోరారు. ఘనా హైకమిషనర్‌గా భారత్‌లో బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా బుధవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. విద్య, శాస్త్ర సాంకేతిక, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని ఘనా హైకమిషనర్ కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు 'టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) మేనేజింగ్ డైరక్టర్ (ఎండీ) టిమ్ రైఫిల్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ వచ్చిన ఆయన సీఎం నివాసానికి వెళ్లి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పెట్టుబడులపై చర్చించారు. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలో ఎఫ్-16 విమాన వింగ్స్‌ను ఉత్పత్తి చేసేందుకు తమ సంస్థ పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు.

## రుణయాప్ బకాయిల పేరుతో నయా మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

మోసపోయినట్టు తెలిసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఇలాంటి కాల్స్ ఎక్కువగా నకిలీ కాల్‌సెంటర్ల నుంచి వస్తున్నాయి. ప్రజలు భయపడకుండా, ముందుగా సంబంధిత రుణయాప్ లేదా బ్యాంకును సంప్రదించి నిజానిజాలు తెలుసుకోవాలని సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించకుండా, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు ఇవ్వవద్దని హెచ్చరిస్తున్నారు.

- తెలియని నంబర్ల నుంచి వచ్చే రుణయాప్ కాల్స్‌ను వెంటనే నమ్మవద్దు
- ఓ టీ పీ, బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు
- బెదిరింపులు వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వండి. అధికారిక యాప్ లేదా బ్యాంక్ కస్టమర్ కేర్ ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోండి- భయంతో డబ్బులు చెల్లించడం పెద్ద నష్టానికి దారి తీస్తుంది

# కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ భేటీ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్ )

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈరోజు ఉదయం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు చేరుకున్న మాజీ మంత్రులు.. కేసీఆర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్లీనరీ నిర్వహించడంపై ప్రధానంగా చర్చించారు. ఏప్రిల్ 27న ప్లీనరీ లేదా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే యోచనలో గులాబీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్లీనరీ లేదా జనరల్ బాడీ పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్‌తో భేటీ అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ సీనియర్ నేత, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీలో చేరికపై కూడా నేటితో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కేసీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డిని మాజీ మంత్రి కేటీఆర్ కలవనున్నారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ స్వయంగా ఆహ్వానించనున్నట్లు సమాచారం.లి ఆపై కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా మాజీ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈరోజు ఉదయమే ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ భేటీ అయి చర్చించార

# 3 కంపెనీల నుంచి 110 కోట్లు

సీఎస్ఆర్ నిధులను వినియోగించవచ్చని సూచించారు. "ప్రభుత్వంతోపాటు కంపెనీలు చేసే ఈ వ్యయంతో రాష్ట్ర విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యమున్న వారిగా తీర్చిదిద్దవచ్చు. భవిష్యత్తు అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయవచ్చు. సమాజాభివృద్ధికి వెచ్చించే ఈ మొత్తాన్ని ఖర్చుగా కాకుండా... భాగస్వామ్యంగా చూడాలి. మా ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తోంది. కంపెనీలు.. వాటికి ఇష్టమైన ఏ రంగాన్ని అయినా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులను ఉపయోగించాలి.

# ఎట్టకేలకు శాంతి!



## రెండు వారాల పాటు కాల్పుల విరమణ

## అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ అంగీకారం

టెహ్రాన్/దుబాయ్/వాషింగ్టన్/ఇస్లామాబాద్:

దాంతో తాత్కాలికంగానైనా పెను ముప్పు తప్పిపోయి ప్రపంచమంతా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంది. ఇరాన్ విజ్ఞప్తి మేరకు కాల్పుల విరమణకు అంగీకరిస్తున్నట్టు మంగళవారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) ట్రంప్ తన ట్రూత్‌సోషల్ మాధ్యంలో పోస్టు చేశారు. కాల్పుల విరమణను ఇరాన్ కూడా ధ్రువీకరించింది. ఇందుకు మద్దతు తెలుపుతూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ రెండు వారాల్లోగా యుద్ధానికి పూర్తిగా తెర దించేందుకు కృషి చేయాలని అమెరికా, ఇరాన్ నిర్ణయానికి వచ్చాయి. అందులో భాగంగా అమెరికా, ఇరాన్ ప్రతినిధులు శుక్ర, లేదా శనివారాల్లో పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో సమావేశం కానున్నారు. అమెరికా బృందానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్‌కు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సారథ్యం వహిస్తారని సమాచారం. ఇరు బృందాలూ గురువారమే ఇస్లామాబాద్ చేరుకోనున్నట్టు చెబుతున్నారు. ఇరాన్ బృందం రాకను అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ధ్రువీకరించినట్టు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

### ట్రెండింగ్ వార్తలు

అయితే ఇరు వర్గాల పరస్పర విరుద్ధ ప్రకటనలతో కాల్పుల విరమణకు సంబంధించి తీవ్ర అయోమయం నెలకొంది. కాల్పుల విరమణ లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని ఒప్పందంలో మధ్యవర్తిగా వ్యవహరించిన పాక్ ప్రధాని ప్రకటించగా, నెతన్యాహు మాత్రం దాన్ని ఖండించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆగబోవని కుండబద్దలు కొట్టారు. అనంతరం ట్రంప్ కూడా దీన్ని ధ్రువీకరించారు. హెజ్బొల్లా కారణంగా కాల్పుల విరమణ లెబనాన్‌కు వర్తించబోదని ఆయన చెప్పుకొచ్చారు. అలాగైతే విరమణ ఒప్పందం నుంచి బయటికి రావడమే గాక చర్చల నుంచే తప్పుకుంటామని ఇరాన్ హెచ్చరించింది! మరోవైపు, అసలు విరమణ ఒప్పందమే చాలా 'బలహీనంగా'ఉందంటూ వాన్స్ పెదవి విరిచారు! ఇంకోవైపు కాల్పుల విరమణ ప్రకటన తర్వాత కూడా ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ నిరి?నరోధంగా దాడులను కొనసాగించింది. దాంతో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై భారీగా దాడులకు దిగింది! ఈ నేపథ్యంలో రెండు వారాల కాల్పుల విరమణ ఏ మేరకు అమలవుతుందన్నది సందేహాస్పదంగా మారింది. దీనికి తోడు, ఇరాన్‌తో ద్వైపాక్షిక చర్చలకు సంబంధించి సంబంధించి ఇప్పటిదాకా తుది ప్రణాళిక అంటూ ఏమీ ఖరారు కాలేదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కోరోలినా లెవిట్ మీడియాకు స్పష్టం చేశారు!

### ఇరాన్ షరతులపై ట్రంప్ అసంతృప్తి

హార్మూజ్ జలసంధిని తక్షణం పూర్తిస్థాయిలో తెరవాలన్న షరతుపైనే కాల్పుల విరమణకు తాను అంగీకరించినట్టు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ 10 షరతులను తమ ముందుంచిందన్నారు. వాటిలో కొన్ని ఆచరణయోగ్యంగానే ఉన్నాయని అభిప్రాయపడ్డ ఆయన, ఆ తర్వాత మాట మార్చారు. ఇరాన్ షరతులు మోసపూరితంగా ఉన్నాయని ఆక్షేపించారు. అంతేగాక ఇరాన్ ఇకముందెప్పుడూ యురేనియం శుద్ధికి దిగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. "ఆ దేశం ఇప్పటికే శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. గతేడాది మా దాడుల్లో భూ స్థాపితమైన ఆ యురేనియం నిల్వలను ఇరాన్ సహకారంతోనే వెలికి తీసి తరలిస్తాం"అని చెప్పుకొచ్చారు. యురేనియం నిల్వలను తమకు అప్పగించని పక్షంలో ఇరాన్‌పై మళ్లీ దాడులు తప్పవని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ హెచ్చరించారు! కానీ ఇందుకు ఆ దేశం ఏ మేరకు అంగీకరిస్తుందన్నది సందేహాస్పదంగా మారింది. యురేనియం నిల్వల అప్పగింతపై ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించలేదు. ఇరాన్‌ను చర్చలకు ఒప్పించడంలో తెర వెనక చైనా కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ట్రంప్ కూడా దీన్ని ధ్రువీకరించారు. ఈ మేరకు తమకు కూడా సమాచారం ఉందని వెల్లడించారు.

### విజయం మాదంటే మాదే

కాల్పుల విరమణ నేపథ్యంలో, నెలన్నర రోజుల యుద్ధంలో గెలిచింది తామంటే తామేనని అమెరికా, ఇరాన్ పోటాపోటీగా ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ కోసం ఇరానే దేబిరించిందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మీడియా సాక్షిగా ప్రకటించారు! ఆ దేశంపై తాము తలపెట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కనీవిని ఎరగని రీతిలో విజయం సాధించిందని చెప్పుకున్నారు. తమ దాడుల ధాటికి ఇరాన్ సైన్యం కనీసం మరికొన్నేళ్లదాకా కోలుకోలేనంతగా దెబ్బ తిన్నట్టు చెప్పారు. అమెరికాయే కాళ్లబేరానికి దిగొచ్చి తాము విధించిన 10 షరతులకు అంగీకరించిందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పలు పోస్టులు చేశారు.

### ప్రపంచ శాంతికి కీలకమైన రోజు!

ఇరాన్ తమపై దాడులను ఆపాలని కోరింది. కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ మునీర్ నాకు చేరవేశారు. ఈ రాత్రికి ఇరాన్‌పై తలపెట్టిన అతి పెద్ద దాడిని నిలిపేయాలని విన్నవించారు. హార్మూజ్ జలసంధిని తక్షణం తెరిచే షరతుపై ఇరాన్‌పై దాడులను 2 వారాల పాటు నిలిపేసేందుకు నేను అంగీకరించా. ఆ దేశంపై దాడుల ద్వారా మేం ఆశించిన లక్ష్యాలన్నింటిని ఇప్పటికే సాధించేశాం. ఇరాన్ మాకు 10 పాయింట్లతో ప్రతిపాదన పంపింది. దానిపై ఈ రెండు వారాల్లో చర్చలు జరిపి ఒప్పందానికి వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతాయి. హార్మూజ్ గుండా నౌకల రాకపోకలు యథావిధిగా సాగేందుకు అమెరికా సాయపడుతుంది. ఇరాన్ తన దేశ పునరి?నర్మాణ ప్రక్రియను మొదలు పెట్టుకోవచ్చు. అమెరికాలో మాదిరిగానే పశ్చిమాసియాలో కూడా త్వరలో స్వర్ణయుగాన్ని ఆస్వాదించాలి. ఇది ప్రపంచ శాంతికే అతి కీలకమైన రోజు!

-- ట్రూత్ సోషల్ పోస్టులో ట్రంప్

ఇరాన్‌కు ఆయుధాలిస్తే 50 % టారిఫ్ విధిస్తా

ఇరాన్ మిత్రదేశాలకు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్: కాల్పుల విరమణ నేపథ్యంలో ఇరాన్‌తో కయ్యానికి కాలు దువ్వబోనని శాంతివచనాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ మిత్రదేశాలపై టారిఫ్‌ల యుద్ధం ప్రకటించారు. ఇరాన్‌కు ఆయుధాలను సరఫరాచేస్తే ఊరుకునేది లేదని స్పష్టంచేశారు. "ఇరాన్‌కు మిలటరీ ఆయుధాలు అందించే ప్రతి దేశంపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తా. అటు ఇరాన్‌కు ఆయుధాలు పంపుతూ ఇటు అమెరికాకు వస్తూత్పత్తులను ఎగుమతి చేసే దేశాలపై 50 శాతం టారిఫ్‌లను మోపుతా. టారిఫ్‌ల విధింపు విషయంలో ఎలాంటి మినహాయింపులు, సడలింపులు ఉండబోవు. ఇకపై ఆయుధాలు పంపిన తక్షణం అదనపు టారిఫ్‌లు అమల్లోకి వస్తాయి"అని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఒక పోస్ట్‌పెట్టారు. ట్రంప్ హెచ్చరికతో అంతర్జాతీయ వాణిజ్యంలో కొత్త అవరోధాలు తలెత్తే ముప్పు ఉంది.

# ఎయిర్‌పోర్టుకు 3 నెలల్లో శంకుస్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు):

మామునూరు ఎయిర్‌పోర్టుకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయాలని భావిస్తున్నామని, ఆదిలాబాద్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టుల ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆదిలా బాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్లు చెప్పారు. ఫీజిబిలిటీ ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీ గోడెం నగేష్, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఢిల్లీలో రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి కీలకమైన సమావేశం జరిగిందన్నారు. ఎప్పటినుంచో తెలంగాణలో.. ఒకే విమానాశ్రయం హైదరాబాద్‌లో ఉందని, మిగిలిన ప్రాంతాల్లోనూ విమానాశ్రయాలుండాలనేది తెలంగాణ ప్రజల ఆకాంక్ష అన్నారు. ఫీజిబిలిటీకి తగ్గట్లుగా విమానాశ్రయాలు నిర్మించాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన అని, అందులో భాగంగా.. వరంగల్‌లో విమానాశ్రయానికి అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు 360 ఎకరాల భూమి కూడా ఉందని, సివిల్ ఏవియేషన్‌తో కలిసి జాయింట్ వెంచర్‌కు సిద్ధంగా ఉన్నామని రక్షణశాఖ చెప్పిందన్నారు. సైన్యానికి శిక్షణతోపాటు సివిల్ ఏవియేషన్ అవసరాల కోసం దాన్ని వాడాలని రక్షణశాఖ మంత్రి చెప్పారన్నారు. ఈనెల 17న ఆదిలాబాద్ భూములను క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులు వెళ్లనున్నట్లు తెలిపారు. అయితే ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుందని, భూ సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆదిలాబాద్ జిల్లా నాయకులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుకు కావాల్సిన అన్ని అనుకూలతలు ఆదిలాబాద్‌కు ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని ఆయన పేర్కొన్నారు. అక్కడ ఫీజిబిలిటీని పరిశీలించాల్సి ఉందన్నారు. తెలంగాణకు ముఖద్వారమైన.. ఆదిలాబాద్‌లోనూ పర్యాటకానికి, వివిధ వాణిజ్య కార్యక్రమాలను ప్రోత్సహించేలా విమానాశ్రయం రావాలని చిరకాల డిమాండ్ ఉందన్నారు. కిషన్‌రెడ్డితో నిరంతరం చర్చిస్తూ.. వివిధ ఫీజిబుల్ ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్మాణంపై దృష్టిసారించామన్నారు. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్‌లో దాదాపు 360 ఎకరాలకు సంబంధించిన రక్షణశాఖ స్థలంలో విమానాశ్రయం నిర్మించాలను కున్నామన్నారు. గత ఏడాది కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్షణశాఖ మంత్రిని కలిశామని, దీనికి ఆ శాఖ అంగీకారం కూడా తెలిపిందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. మొదట దీన్ని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని అనుకున్నామని, కానీ డిఫెన్స్ మినిస్ట్రీకి వ్యూహాత్మకమైన ప్రాంతం కావడం, వైమానిక దళం ట్రైనింగ్‌కు కీలకమైన ప్రాంతం కావడంతో.. ఈ విమానాశ్రయాన్ని డిఫెన్స్ మినిస్ట్రీ నిర్మించాలని నిర్ణయించిందని, దీంట్లో ఒక పక్కన సామాన్య ప్రజలకోసం విమానసేవల టర్మినల్‌ను ఎయిర్‌పోర్ట్ అథారిటీ నిర్మించనుందన్నారు. విమానయాన శాఖ, రక్షణశాఖ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి.. ఏప్రిల్ 17న క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తర్వాత.. రన్ వే ఓరియంటేషన్ పై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఆ ఫీల్డ్ విజిట్ తర్వాత.. రక్షణశాఖ మాస్టర్ ప్లాన్‌కు అంగీకారం తెలియజేస్తారన్నారు. అనంతరం శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని అప్పజెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. అందుకు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చామని, దానికి అంగీకారం తెలిపినట్లు ఆయన చెప్పారు.

### ప్రభుత్వం ఇచ్చిన ఆ స్థలం ఫీజిబుల్ కాదు..

ఆదిలాబాద్ చాలా ఐడియల్ లొకేషన్ అని, భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉన్న ప్రాంతమన్నారు. ఒక కమర్షియల్ హబ్‌గా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందన్నారు. జేవర్ విమానాశ్రయంను యూపీ ప్రభుత్వం పీపీపీ మోడల్‌లో చేపట్టారని, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలంటే.. రాష్ట్రం భూమిని మాకు అప్పగించాలన్నారు. ఇలాంటి 36 విమానాశ్రయాలు దేశవ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఒక విమానాశ్రయానికి 600 నుంచి 700 ఎకరాలు అవసరమని, పెద్దపెద్ద విమానాశ్రయాలు భవిష్యత్ కోసం కావాలంటే.. కనీసం 1200 ఎకరాలు అవసరం అవుతాయన్నారు. కొత్తగూడెంకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఫీజిబుల్ కాదని, ఈ విషయాన్ని వారికి తెలియజేశామన్నారు.

### కేంద్రమంత్రులతో చర్చించాం: కిషన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉన్నదని, ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందన్నారు. ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించామకని పేర్కొన్నారు.

# లెబనాన్‌పై భీకర దాడులు



- 700 మందికి గాయాలు
- 10 నిమిషాలు...100 లక్ష్యాలు!
- బీరూట్‌పై ఇజ్రాయెల్ బాంబులు
- ఇరాన్‌పైనా భారీగా దాడుల వర్షం
- ప్రతి దాడులతో విరుచుకుపడ్డ ఇరాన్

బీరూట్/దుబాయ్/టెల్ అవీవ్: తాజా కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించబోదన్న ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసింది. బుధవారం మధ్యాహ్నం ఆ దేశంపై భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఎలాంటి హెచ్చరికలూ లేకుండానే రాజధాని బీరూట్‌పై కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే ఏకంగా 100కు పైగా లక్ష్యాలపై క్షిపణులు, బాంబుల వర్షం కురిపించింది. అత్యంత జనసమ్మర్ధంతో కూడిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుంది! దాంతో పలు పౌర, వాణిజ్య ప్రాంతాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. నివాస స్థలాలు, అపార్ట్‌మెంట్లు కుప్పకూలాయి. ఈ దాడులకు ఏకంగా 112 మందికి పైగా బలైనట్టు లెబనాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. 700 మందికి పైగా గాయపడ్డట్టు వెల్లడించింది. వారందరినీ హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు. ఈ నేపథ్యంలో ప్రాణనష్టం భారీగా పెరగవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అల్ మజారా ప్రాంతంలో దగ్ధమైన వాహనాల్లో కాలి బుగ్గిగా మారిన మృతదేహాలను వెలికితీసినట్టు ఏపీ వార్తా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైన నాటినుంచీ లెబనాన్‌పై ఇదే అతి భారీ దాడి అని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది! దక్షిణ లెబనాన్‌తో పాటు తూర్పున బెక్కా లోయపైనా క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దాడులపై మీడియా ప్రశ్నలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుండబద్దలు కొట్టినట్టుగా బదులిచ్చారు. "ఇజ్రాయెల్--లెబనాన్ ఘర్షణకు ఇరాన్‌తో సంబంధం లేదు. కనుక కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తించబోదు"అని మరోసారి స్పష్టం చేశారు. దాడులను అనాగరిక చర్యగా లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ అభివరి?ణంచారు. తాము కేవలం క్షిపణి లాంచర్లు, కమాండ్ కేంద్రాలు, నిఘా వ్యవస్థలనే లక్ష్యంగా చేసుకున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో కాల్పులకు తెర దించేందుకు ఇజ్రాయెల్‌తో చర్చలకు సిద్ధమని లెబనాన్ ప్రకటించింది. గత 40 రోజుల దాడుల్లో లెబనాన్‌లో 1,530 మందికి పైగా మరణించారు. 10 లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారు.

### దద్దరిల్లిన టెహ్రాన్

ఇరాన్‌పై కూడా దాడులు జరిగాయి. పేలుళ్లతో రాజధాని టెహ్రాన్ దద్దరిల్లిపోయింది. లావాన్ దీవిలోని చమురు క్షేత్రంపైనా ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు దిగింది. ఇందుకు ప్రతీకారంగా ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై పెద్ద ఎత్తున దాడులు కొనసాగించింది. భారీ సంఖ్యలో దూసుకొచ్చిన డ్రోన్లు, క్షిపణులను అడ్డుకున్నట్టు ఇజ్రాయెల్‌తో పాటు యూఏఈ, కువైట్, బహ్రెయిన్ తదితర దేశాలు వెల్లడించాయి.

### లెబనాన్‌పై దాడులతో ఇరాన్ నిర్ణయం

టెహ్రాన్: అంతర్జాతీయంగా చమురు సరఫరాలకు జీవనాడి అయిన హార్మూజ్ జలసంధి ఎట్టకేలకు తెరుచుకుందన్న ఆనందనం కొద్ది గంటల ముచ్చటగానే ముగిసింది. అమెరికాతో రెండు వారాల కాల్పుల విరమణ నేపథ్యంలో 40 రోజుల ప్రతిష్టంభన అనంతరం బుధవారం ఉదయమే హార్మూజ్‌ను ఇరాన్ తెరిచిన విషయం తెలిసిందే. ఆ వెంటనే కొన్ని నౌకలు దాని గుండా వెళ్లినట్టు వార్తలు కూడా వచ్చాయి. ఆ తర్వాత కాసేపటికే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ దాడులకు దిగింది. దాంతో హార్మూజ్‌ను మళ్లీ మూసేస్తూ ఇరాన్ నిర్ణయం తీసుకుంది! లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలోనే జలసంధిని మూసేసినట్టు ఫార్స్ న్యూస్ వార్తా సంస్థ వెల్లడించింది.



# జాతీయ అంబేడ్కర్ అవార్డు గ్రహీతకు సన్మానం

**ఎండపల్లి, ఏప్రిల్ 08, ( ప్రజాతీర్పు ):**

ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రానికి చెందిన అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు, సామాజిక ఉద్యమకారులు, పాత్రికేయుడు సుంచు మల్లేశం ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ధర్మారం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బంజేరుపల్లి తండా అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు నున్నావత్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజ్మీర బాలునాయక్. ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్. అజ్మీరా రమేష్ నాయక్, నున్నావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్,

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 8**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ శాశ్వత దాతలచే బెల్లంపల్లి మార్కెట్ ఏరియాలో నిర్వహించిన జనహిత అన్నపూర్ణ 400వ సారి అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి- రమేష్ బాబు మరియు బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాథరీ స్వామి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదల ఒకపూట ఆకలి తీర్చేందుకు చేస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయం అన్నారు. అదే విధంగా జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవయవ దాన కార్యక్రమం, బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఐ డొనేషన్ లాంటి సేవా కార్యక్రమాలను కొనియాడారు.



# అంబేడ్కర్ అన్ని వర్గాలకు ఆదర్శనీయుడు

- కొత్తపేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి
- అంబేడ్కర్ విగ్రహానికి భూమి పూజ

**ఎండపల్లి, ఏప్రిల్ 08,( ప్రజా తీర్పు )**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ బి. ఆర్. అంబేడ్కర్ అన్ని సామాజిక వర్గాలకు ఆదర్శనీయుడని ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట గ్రామపంచాయతీ సమీపంలో బుధవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ కాంస్య విగ్రహం నిర్మాణం కోసం గ్రామ స్తులందరితో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మరవెని రాజేశం, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు న్యాతరి మల్లేశం, చెన్న కుమారస్వామి, గోపాల లచ్చయ్య, నక్క యాదగిరి, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 8**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో,సీపీ, అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి,పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్ఐ భాస్కర్ రావు ఉన్నారు.

# మాత శిశు సంరక్షణకు కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 8**



ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# యువతకు 'సమత గ్రంథాలయం' అండ

## వార్డ్ ఆఫీసర్ అభినవ్ పుస్తకాల విరాళం

**పెద్దపల్లి, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు):**

జ్ఞానమే ఆయుధంగా మలచుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే నిరుద్యోగ యువతకు 'సమతా గ్రంథాలయం' దిక్సూచిగా మారుతోంది. ఈ క్రమంలో గ్రంథాలయానికి సహాయం చేసేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. బుధవారం రామగుండం 33వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ మేక అభినవ్ తన ఉదారతను చాటుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం గ్రూప్-1 మెయిన్స్‌కు సంబంధించిన విలువైన పుస్తకాలను ఆయన విరాళంగా అందజేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండేందుకు అభినవ్ ఈ చొరవ తీసుకున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్, తెలంగాణ ఎకానమీ, జాగ్రఫీ మరియు తెలంగాణ ఉద్యమ చరిత్ర వంటి కీలకమైన సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను ఆయన గ్రంథాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం నగేష్ మాట్లాడుతూ.. "సమాజంలో ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. నిరుద్యోగులు ఉన్నత ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో మేము నడిపిస్తున్న ఈ గ్రంథాలయానికి అభినవ్ పుస్తకాలు అందజేయడం చాలా సంతోషకరం" అని పేర్కొన్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ విద్యావ్యాప్తికి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భువనేశ్వరితో పాటు సమతా సైనిక్ దళ్ సభ్యులు గూడూరు రిలవన్ కుమార్, గన్న మహేష్, మేకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. యువత చదువు పట్ల ఆసక్తి చూపి, ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాల్సిందే

- వెల్గటూర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పత్తిపాక వెంకటేష్,

**ఎండపల్లి, ఏప్రిల్ 08, ( ప్రజా తీర్పు ):**



వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇళ్లస్థలాలను కేటాయించి, ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే మీడియాను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడేమో అదిగో ఇదిగో అంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల గురించి పూటకో ప్రకటనలు చేస్తున్నారే తప్ప, వారికి అందజేసింది లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి వెల్గటూర్( వెల్గటూర్, ఎండపల్లి) మండలాల్లో అప్పటి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిన్నా, పెద్ద అనే పత్రికల తారతమ్యం లేకుండా వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కు సంబంధించిన ప్రొసీడింగ్ లు అందజేయడానికి యుద్ధ ప్రాతిపదికన అధికారులు చర్యలు తీసుకునే విధంగా కృషి చేశారని అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, ధర్మపురి నియోజకవర్గంలోని అని మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, జర్నలిస్టుల కాలనీ ఏర్పాటు చేయించాలన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ఏళ్ళ తరబడి జాప్యం చేస్తున్నారని, జర్నలిస్టులకు కాంగ్రెస్ మొండి "చేయి" చూపే ప్రయత్నం చేయడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల వారికి మద్దతుగా అన్ని జర్నలిస్టు సంఘాలను కలుపుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అత్యవసర వైద్య సేవల విభాగం వైద్యులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు ):**



జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 8.**

జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ విమర్శకులకు ఘాటుగా సమాధానం చెప్పారు. జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు బుధవారం జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామానికి చెందిన సిర్ర నర్మదా మోహన్ ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి,కానుకగా చీరను ఎమ్మెల్యే వారికీ కానుకగా అందజేశారు. ఈ సశీదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరే కాకుండా అదనంగా 1200 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. జగిత్యాల పట్టణములో 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పన చేయటం జరిగిందన్నారు. జగిత్యాలకు ఎస్సీ సబ్ ప్లాన్



నిధులు 5 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా, విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల ఇంటి కల సాకారం అయిందన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామనీ ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ద్వారా అదనపు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో మోతే గ్రామానికి దాదాపు కోటి రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు.



## డి జె ఎఫ్ డబ్ల్యూ జిల్లా ఇంచార్జీగా బండం చంద్రశేఖర్ రెడ్డి నియామకం

**మంథని, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు) :**

డి జె ఎఫ్ డబ్ల్యూ పెద్దపల్లి జిల్లా ఇంచార్జీగా బండం చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. బుధవారం మంథని పట్టణంలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు దార మధు ఈ నియామకాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని జర్నలిస్టులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటిత శక్తితో ముందుకు సాగితేనే జర్నలిస్టుల హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా ఇంచార్జ్ బండం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే సంఘం బలోపేతం అవుతుందని, అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సతీశ్, జంజర్ల రమేశ్, అంబటి సాయి, ఓల్లాల సంతోష్ కుమార్, ఎగోలపు సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం

**పెద్దపల్లి, ఏప్రిల్ 8 ( ప్రజాతీర్పు):**

స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రద్దు చేసి, విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టిజన్ కార్మికులు బుధవారం నిరవధిక సమ్మెకు దిగారు. మొదటి రోజు సమ్మె విజయవంతమైందని కార్మికులు తెలిపారు. తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సుమారు 20 వేల ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీవీ ఏఈ జెఎసి పిలుపు మేరకు రామగుండం సర్కిల్ కార్యాలయం ఎదుట ఉదయం 9 గంటల నుంచి విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు.రామగుండం డివిజన్, మంథని సబ్ డివిజన్ పరిధిలోని కార్మికులు 100 శాతం సమ్మెలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఒకే సంస్థలో ఒకే రూల్స్ అమలు చేయాలని, స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రద్దు చేసి విద్యార్హత ఆధారంగా ఉద్యోగాల్లో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారం చూపే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.ఇప్పటివరకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విలీనం చేస్తామని హామీ ఇచ్చి, ఆర్టిజన్ వ్యవస్థను కొనసాగిస్తూ పాత నిబంధనలు అమలు చేయడంతో తమకు ఎటువంటి ప్రయోజనాలు లభించడం లేదన్నారు. ఎన్నికల ముందు ప్రస్తుత ప్రభుత్వం, విద్యుత్ శాఖ మంత్రి హామీ ఇచ్చినా రెండేళ్లు గడిచినా సమస్యలపై చర్చలు జరపలేదని విమర్శించారు.ఈ నేపథ్యంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, ఖలీద్, మల్లారపు ప్రభాకర్, ఎస్. రవి, ధర్మా నాయక్, జి. కిరణ్, సందీప్, శ్రీనాథ్, బోరే శ్రీనివాస్, జనార్ధన్, ప్రణయ్, శరత్, ఏ. కృష్ణ, ఎల్. శ్రీకృష్ణ, జ్యోతి, రవికుమార్, రమేష్, శ్రీనివాస్, యూసఫ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.



## పెద్దపల్లిలో సురక్షిత మాతృత్వ కార్యక్రమం ప్రారంభం

**పెద్దపల్లి, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు):**

ప్రజా పాలన--ప్రజా ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో సురక్షిత మాతృత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ సంరక్షణ ప్రతి కుటుంబానికి కీలకమని పేర్కొన్నారు. గర్భిణీలు గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు అవసరమైన టీకాలు సమయానికి తీసుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకోవడం సురక్షితమని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ బి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి వాణిశ్రీ, ఆర్ఎంవో డాక్టర్ విజయ్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ టి రవీందర్, గైనకాలజీ వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, నర్సులు, గర్భిణీలు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి నాలుగు అవార్డులు

**పెద్దపల్లి, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు):**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య బృందాన్ని అభినందించారు.అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా) డాక్టర్ కే. శ్రీధర్ ప్రథమ అవార్డు అందుకున్నారు. 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినందుకు రెండో అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో ప్రథమ స్థానాన్ని సాధించి మూడో అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు. వైద్య బృందం సాధించిన అవార్డులను కలెక్టర్‌కు చూపించగా, ఆయన తన చాంబర్‌లో సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.




## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 8**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ శాసన మండలి గౌరవ ప్రతిపక్ష నాయకులు మరియు తెలంగాణ మాజీ స్పీకర్ శ్రీ మధుసూదనాచారి గారు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



## న్యాయవాదిని చంపుతానని బెదిరింపు

### చర్యల కోసం న్యాయవాదుల నిరసన...

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 8**

వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు పిట్టల భూమేష్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు బుధవారం వేములవాడ కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్ మాట్లాడుతూ, ధర్మపురి పట్టణానికి చెందిన రౌడీషీటర్ గంగాధర్, పిట్టల భూమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగిస్తాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత వ్యక్తిపై కఠినమైన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మొగిలి సుజాత, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసి సభ్యులు మారుముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి మెంబర్ ఉల్లెందుల అనిల్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పెంట రాజు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, కందుల క్రాంతి కుమార్,నరాల శ్రీనివాస్, కాతుబండ నర్సింగరావు, నడిగోట్ల హరికృష్ణ, పిల్లి మధు, రేగుల రాజకుమార్, మహిళ న్యాయవాదులు పడిగెల మమత, నాయిమా నాసారి తదితరులు పాల్గొన్నారు..



## డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతలు స్వీకరణ

**(శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్ బ్యూరో) ఏప్రిల్ 8**

కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన యాదగిరి సునీల్ రావు శుభముహూర్తంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బాధ్యతలు చేపట్టారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ యాదగిరి సునీల్ రావును శాలువాతో సత్కరించి, డిప్యూటీ మేయర్ పదవిలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో, మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లందరితో సమన్వయంగా పనిచేస్తూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, యాదగిరి సునీల్ రావుకు అభినందనలు తెలిపారు.

# జాతీయోద్యమానికి ఊపిరి పోసిన రియల్ హీరో బంకించంద్ర చట్టోపాధ్యాయ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 8 :**

బెంగాలీ సాహిత్య పితామహుడు, వందేమాతరం గీత సృష్టికర్త బంకించంద్ర ఛటర్జీ 132వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో ఛటర్జీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర ఛటర్జీ అగ్రగణ్యుడని, ఒక్క బెంగాలీ సాహిత్యాన్ని కాక సమస్త భారతీయ సాహిత్యాలను ఆయన ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేశాడని, పూర్వకాలంలో కానీ ఇటీవల కాలంలో కానీ ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటంలో స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహాకవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి ఉద్యమింపజేసిన సంఘటన బంకించంద్రుడి విషయంలో లాగా మరొక దేశంలో మరొక దేశ స్వాతంత్రోద్యమంలో సంభవించలేదని, బంకించంద్రుడి వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఊహించలేమని, ఆనాడు బ్రిటిష్ వారు వెయ్యి ఫిరంగులు ఎత్తి పెడితే మన



భారతీయులు వందేమాతరం నినాదంతో వేయి ఫిరంగులకు మించిన భయాన్ని బ్రిటిష్ వారిలో పుట్టించారని, వందేమాతరం అని పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా నినదించారని, వందేమాతర గీతం తారకమంత్రంగా పనిచేసి గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను రగిలించి శక్తివంతమైన జాతీయ గీతం అయినదని, నరనరాల్లో దేశభక్తిని నింపిన వందేమాతర గీతంలో భారతదేశ గొప్పతనం తెలుస్తుందని, బ్రిటిష్ వారి మెడలు వంచిన సమరఘోషే వందేమాతరం అని, దీన్ని 1870లో ఆయన రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రధాన స్ఫూర్తిగా నిలిచిందని, బెంగాలీలో ఆధునిక నవలలకు పునాది వేశారని, ఆయన నవలలు సాహిత్య వాహనంగా గద్యాన్ని బలోపేతం చేశాయని, ఆయన నవలలు ముఖ్యంగా ఆనందమఠం, భారతీయ సంస్కృతి, దేశభక్తి మరియు ఆత్మ గౌరవాన్ని పెంపొందించాయని, చటర్జీ కేవలం రచయిత మాత్రమే కాదు, హిందూ సమాజంలోని దురాచారాలను (సతీసహగమనం, బాల్యవివాహాలు) నిరసిస్తూ సంస్కరణలను సమర్థించారని, రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ చంద్ర చటోపాధ్యాయ వంటి ప్రముఖులకు ఆయన మార్గదర్శకుడని, బంకించంద్ర ఛటర్జీ కేవలం నవలా రచయితగా కాకుండా, దేశభక్తిని మరియు జాతీయ చైతన్యాన్ని పెంపొందించిన మహనీయుడి గా చరిత్ర గుర్తించుకుంటుందని" పేర్కొన్నారు.

# 18న హైదరాబాద్‌లో 'ఉద్యమకారుల గర్జన'

- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి.
- జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపు

**జమ్మికుంట, ఏప్రిల్ 08 (ప్రజాతీర్పు)**

ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఫోరం అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 18న హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. కావున ఈ ప్రాంతంలోని ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య, తనుగుల సర్పంచ్ జక్కె కిరణ్, వావిలాల సర్పంచ్ కొండా అర్జున్, శంభునిపల్లి సర్పంచ్ రాసపెల్లి సదానందం, టేకుర్తి సర్పంచ్ టి. శ్రీనివాస్ గౌడ్, చిన్న కోమటిపల్లి సర్పంచ్ ముడెడ్ల కుమారస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ ఎం వెంకటరెడ్డి, వావిలాల మాజీ ఎంపీటీసీ బొమ్మకంటి మహేంద్రచారి, నాగంపేట మాజీ సర్పంచ్ చిన్ని కృష్ణా రెడ్డి, తనుగుల మాజీ సర్పంచ్ సిహెచ్. రామస్వామి, శాయంపేట మాజీ సర్పంచ్ వై. రవీందర్,డి సంజీవ్, బి శంకర్ , కె. మల్లారెడ్డి , పంజాల కుమారస్వామి, ఆరెడ్డి కృష్ణారెడ్డి, మాటేటి సమ్మయ్య, ఎండి. అబ్బాస్ అలీ, బి. కొమురయ్య, ఓరుగంటి హేమచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలపురం అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 8**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలపురం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శ్రీమంతం, అన్నప్రసాన, అక్షరాభ్యాసం, కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి గంగాధర్,పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, శిశువులకు ఆశీర్వచనాలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. గ్రామ బాలల సంక్షేమం పట్ల తమ కట్టుబాటును తెలియజేస్తూ, అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమలో గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రమ్,ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు,ఎం ఎల్ హెచ్ పి మౌనిక,ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్స్ లాల్ బీ, హరిత,ఆశలు మంగ,ఉమా, అంగన్వాడి ఆయా రాజమ్మ, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యలక్ష్మి పథకాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

కోహెడ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్

**కోహెడ, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో బుధవారం ఆరోగ్యలక్ష్మి సమావేశశీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ సుజాత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వశీ అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు " అన్నప్రాసణ" నిర్వహించారు. అలాగే అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్న ముగ్గురు విద్యార్థినులకు పోగ్రెస్ కార్డులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి విజయ ఆయా బందెల లక్ష్మి ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ సిఏ హేమలత ఆశా వర్కర్ కొంకటి అశ్విని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం గ్యాస్ పైపులైన్ పనులు వేగవంతం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్, 8(ప్రజా తీర్పు )**




ఖమ్మం నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (జ+ణ) పైపులైన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ మేరకు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థ క్వాలిటీ ఇంచార్జ్ రామకృష్ణతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పైపులైన్ రూట్ మ్యాప్, ప్రస్తుత పనుల పురోగతి, ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అమలులో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ, అనుమతుల మంజూరు, రోడ్ల తవ్వకాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన సింగిల్ విండో విధానం ద్వారా 24 గంటల్లో అనుమతులు పొందే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, డిగ్ అండ్ రీస్టోర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరతను నివారించడానికి పీఎన్‌జీ సరఫరాను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంటూ, మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టుకు నోడల్ అధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం పరిశ్రమల శాఖను బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (జ+ణ) జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పీఎన్‌జీ సరఫరా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు, జ+ణ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఇండ్ల గణన బ్లాకులు పక్కాగా రూపొందించాలి : కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 08 (ప్రజా తీర్పు)**



పక్కాగా ఇండ్ల గణన బ్లాక్ తయ వారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధబ వారం కలె క్టరేట్లోని సమా వేశం మంది రంలో జనగణన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జనగణలో భాగంగా పక్కాగా ఇండ్ల గణనా బ్లాకులు తయారు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో 9 మంది అధికారులు టీం గా ఏర్పడి క్లస్టర్ లో జరుగుతున్న గణనలో పలు సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు. జనాభా, గ్రామ ,మండల, పట్టణ ,సరిహద్దుల పై పలు సూచనలు చేస్తారని తెలిపారు. టీం సభ్యులు, జనాభా గణాంక అధికారులు సమన్వయంతో ఇండ్ల గణన బ్లాక్ లిస్టు పక్కగా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈడియం సందీప్, తాహాసిల్దారులు, గణాంక అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(దండే భూమన్న, ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 8**



నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డంప్ యార్డ్ సమస్యపై కలెక్టర్ తో చర్చించిన వొడితల ప్రణవ్

ఇప్పటికే మంత్రులు,మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించిన ప్రణవ్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 8**

హుజూరాబాద్ పట్టణ శివారులోనీ సిర్సపల్లి ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పై,జీవన ప్రమాణాలకు దూరంగా ఉండాలని,దాన్ని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో బుధవారం సుదీర్ఘంగా చర్చించారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా కలెక్టర్ ను స్థానిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డంపింగ్ యార్డు వల్ల కలిగే నష్టాలను, పంటలకు తలెత్తే ఇబ్బందులను,రైతులకు కలిగే నష్టాలను,జనావాసాలకు దూరంగా ఉండాలని తెలిపారు. దీనిపై ఇప్పటికే మంత్రులను, మున్సిపల్ శాఖ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందజేశామని, దీనిపై మరోసారి అధికారులతో చర్చించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పూర్తి నివేదిక తీసుకుంటానని తెలిపారు.

## సింగరేణి కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్జీ-3 అధికారులు

బిజెపి నాయకులు శ్రీనివాస్ ఆరోపణ

**మంథని, ఏప్రిల్08 (ప్రజాతీర్పు)**



రామగిరి మండలం సెంటనరీకాలనిలో బిజెపి నాయకులు అలాగే ఎంపిటిసిల పోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్జీ-3 లోని అధికారుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి సింగరేణి కార్మికుల క్వాటర్స్ లో వారి పిల్లలు కూతురు కొడుకు అల్లుడు ఉంటే మీరు ప్రైవేట్ వారని చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కరెంట్ కట్ చేయడం, నీళ్లు కట్ చేయడం, కార్మికులకు పీనల్ రెంట్ వేయడం ఇది ఎక్కడి న్యాయం. సింగరేణి కంపెనీలో 11 డివిజన్లో ఎక్కడ లేని ఈ పద్ధతి ఇక్కడ చేయడం విడ్డూరం అధికారులు సింగరేణి కంపెనీలో పని చేస్తున్నామని మరిచిపోయి మాకే అధికారం ఉన్నది. మేము ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తాం అంటున్నారు. అధికారులకు అడుగులకు మడుగులోత్తుతున్న యూనియన్ నాయకులు గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడితే కూడా మాట్లాడకపోవడం బాధాకరం. ఆర్జీ-3లో అనేకమైన సమస్యలు ఉన్న తాగునీటి శుభ్రత కార్మికుల సంక్షేమం మరిచి కేవలం కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా అధికారులు వ్యవహరించడం సరైనది కాదు. వందల క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయి శిథిల వ్యవస్థ లో ఉన్నాయి వాటిని పట్టించుకోకుండా కార్మిక కుటుంబాలు ఉంటే ఇబ్బందులకు గురి చేస్తారా ఎండాకాలం అని కూడా చూడకుండా, పిల్లలకు స్కూలు ఉన్నాయని చూడకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సింగరేణి ఆర్జీ-3లో ఉన్న జీఎం, పర్సనల్ అండ్ ఎస్టేట్ అధికారుల తీరు మారకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున జీఎం ఆఫీస్ ముట్టడి చేస్తాం అని అన్నారు.



## సింగరేణి వి టి సి సెంటర్‌లో నేత్రదానం పై అవగాహన సదస్సు

- లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి

**మంథని, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలం సెంటినరీకాలనిలోని సింగరేణి వి టి సి సెంటర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సింగరేణి వి టి సి సెంటర్‌లో ఐటిఐ అప్రెంటిస్ ట్రైనింగ్ పొందుతున్న అభ్యర్థులకు నేత్రదానం ప్రాముఖ్యత, దాని ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ అలాగే ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పీటిసి గంట వెంకటరమణారెడ్డి, మాట్లాడుతూ.. నేత్రదానం అత్యంత మహత్తరమైన దానం అని, మనం మరణానంతరం కూడా మరో వ్యక్తికి చూపు ఇవ్వగలిగే గొప్ప సేవ ఇదేనని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని, సమాజంలో అవగాహన పెంచడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, సలహాదారు నూక రమేష్, అప్రెంటిస్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ సాంబయ్య పాల్గొన్నారు. ట్రైనింగ్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## హెచ్ పివి వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**

అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్ ఆదేశాల మేరకు హెచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్ ను హుస్నాబాద్ శాసనసభ్యుడు తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 14 ఏళ్ళ వయస్సు నిండిన బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోని గర్భాశయ క్యాన్సర్ రాకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ పైసా శ్రీకాంత్, కొండేటి సతీష్, దొబ్బల అనిల్, వేముగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.




## యువజన అభివృద్ధి కోసం రాంబాబు ఎంతో కృషి చేశారు

### మేయర్ కోలగని శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 8**

కరీంనగర్ జిల్లాలో యువజన అభివృద్ధి , సంక్షేమం కోసం యువజన అధికారి రాంబాబు ఎంతో కృషి చేశారని , అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేసి యువతలో అవగాహన,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించడంతోనే జిల్లాలో యువజన కార్యక్రమాలు మరింత పురోగతి సాధించాయని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక మైభారత్ కేంద్రశీలో జిల్లా యువజన అధికారి రాంబాబు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొనిపై వ్యాఖ్యలు చేశారు. యువజన అధికారి రాంబాబు జిల్లాలో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ శ్రీనివాస్ చెప్పారు. రాంబాబు బదిలీపై బాధ ఉన్నప్పటికీ ,కొత్త స్థానంలో వచ్చేవారు కూడా అదే విధంగా సేవలందించి మరిన్ని విజయాలు కరీంనగర్ యువజన విభాగానికి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ మాట్లాడుతూ సేవాభావంతో, కృషితో యువతను ముందుకు నడిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ ప్రోగ్రాం అధికారి బి రవీందర్, కార్పొరేటర్ లు చంద్ర, గాజా రమ శివరాం, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, ముతునూరి హరీష్ తొర్తి శ్రీనివాస్ స్వామి విష్ణు వర్ధన్ తాడూరి శివకృష్ణ అశోక్ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



## నాడు అమ్మ.. నేడు నాన్న మృతి..

- అనాథలైన చిన్నారులు
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**రామడుగు/చొప్పదండి, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు):**

చొప్పదండి మండలంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మండలంలోని చాకుంట గ్రామంలో తల్లి, తండ్రి మరణించడంతో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చాకుంట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఐలవేణి తిరుపతి, లావణ్య లకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా మూడు సంవత్సరాల క్రితం ఐలవేణి లావణ్య కిడ్నీ వ్యాధితో మృతి చెందగా, ఇటీవల ఆరు రోజుల క్రితం ఐలవేణి తిరుపతి ఆకస్మికంగా కన్నుమూశారు. దీంతో తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఈ చిన్నారులు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కన్నీటి పర్యంతంగా జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రుక్మాపూర్‌లోని మోడల్ స్కూల్‌లో పెద్ద కుమారుడు ఆదిత్య 7వ తరగతి, చిన్న కుమారుడు శ్రీనివాస్ 6వ తరగతి చదువుతున్నారు. ఇక ఆదిత్య ఒక కన్ను సమస్యతో బాధపడుతూ ఉండగా, అతనికి అత్యవసర శస్త్రచికిత్స అవసరమని గ్రామస్తులు తెలిపారు. అయితే ఆపరేషన్ కోసం కావలసిన ఆర్థిక సహాయం లేకపోవడం కుటుంబ పరిస్థితిని మరింత విషమంగా మార్చింది. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధిత చిన్నారులకు ప్రభుత్వ పరంగా తక్షణ సహాయం అందించాలని కోరుతున్నారు. అలాగే మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం చేయాలనుకునే దాతలు వీరికి ఆపన్న హస్తం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం చేయాలనుకునే వారు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా 9963234892 నంబర్‌కు లేదా బ్యాంక్ ఖాతా నంబర్ 79069793367 (ఐఎఫ్‌ఎస్సి కోడ్: TGRB0000100) ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉపసర్పంచ్ పై ఆరోపణలు అవాస్తవం

**సిద్దిపేట హుస్నాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**



కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఉప సర్పంచ్ సింగరయ్య పై వేల్పుల బాలవ్వ ఆరోపణలు చేయడం అవాస్తవమని బుధవారం తెలియజేశారు. గతంలో సముద్రాల గ్రామైక్య సంఘం తేజ వివో లో కార్యదర్శిగా పనిచేసినది. ఇంతలో గ్రామపంచాయతీకి సంబంధించిన ఎన్నికలు రావడం వల్ల అధికారులకు తెలియకుండా వార్డు మెంబర్ గా పోటీ చేసి నామినేషన్ వేశారు. ఇట్టి విషయము అధికారులకు తెలియడంతో రాజీనామా లెటర్ సమర్పించాలని అధికారులు అడగగా రాజీనామా చేయడం జరిగింది. ఎన్నికల్లో పోటీ చేయగా వార్డు మెంబర్ గా ఓడిపోయినది. మళ్లీ కార్యదర్శి పదవిలో కొనసాగుతానని అనడం జరిగింది. గ్రామసభలో వివో కార్యదర్శిగా ఎవరిని ఉంచారని అడగనే లేదు. గ్రామసభ అయిపోయిన తర్వాత ఐకెపి అధికారిని అడగగా వేరే వాళ్లను పెట్టారని నేను ఒక గ్రామ ప్రజాప్రతినిధిగా ఉపసర్పంచిగా వారికి చెప్పడం జరిగింది. నువ్వు చెప్పడమేంది వాళ్లే చెప్పాలని అన్నది. ప్రోటోకాల్ ను పాటించలేదని మేము ప్రశ్నించగా దానిని జీర్ణించుకోలేని నాయకులు ఈ సమస్య వెనకాల కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలవ్వ వెంబడి ఉండి ఈ సమస్యను సాగదీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నా ఎదుగుదలను జీర్ణించుకోలేక, ఎదిరించలేక ఈ సమస్యను ఆసరాగా తీసుకొని మా సామాజిక వర్గానికి చెందిన బాలవ్వతో కథ నడిపిస్తున్నారు. మా కుటుంబంలో మా సతీమణి 1999లో పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామ దీపికగా పనిచేస్తూ గ్రూపులను తయారు చేసినది. తదనంతరం ఐకెపిలో ఎంట్రన్స్ రాసి పాస్ అయినది వివో ఏ గా సెలెక్ట్ అయ్యారు. సముద్రాలలో ఉన్నటువంటి ఇన్నోవేషన్ పార్కు ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన ఆఫీసర్ మా చిన్న కుమారుడైనటువంటి అభిలాషను ఆ కంపెనీలో పని చేయడానికి తీసుకున్నాడు. నేనేమో వార్డు మెంబర్ గా గెలిచి ఉప సర్పంచ్ గా అయ్యాను. మా ఇంట్లో మూడు ఉద్యోగాలు ఉన్నాయని ఆమె అనడం ఎంతవరకు సమంజసం అధికారులను నేను బెదిరించలేదు. నా పైన వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఖండిస్తున్నానని సింగరయ్య వెల్లడించారు.

# హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ను రద్దు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

- ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లేకపోతే ఉద్యమం తీవ్రమౌతుంది
- దీక్షను విరమించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**

హుజురాబాద్ లో సిరిసపల్లి వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ ను తక్షణమే రద్దు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం నాడు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒక్కరోజు చేపట్టిన నిరాహార దీక్షను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విరమించారు. హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ గత 17 రోజులుగా అఖిలపక్ష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ప్రజలు చేస్తున్నట్టు విషయం తెలిసిందే. ఈనెల మూడో తారీఖున డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ బందుకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేసిన నేపథ్యంలో అధికార విపక్ష పార్టీల్లో చలనం వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను ఈ అంశంపై స్పందించి హుజురాబాద్ కు వచ్చి అఖిలపక్ష ఆధ్వర్యంలో సాగుతున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం నుండి బుధవారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల నిరాహార దీక్షకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పూనుకోవడంతో ఒక్కసారిగా డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం స్వరూపం మారిపోయింది.. బుధవారం ఉదయం నుండి ఎమ్మెల్యే దీక్షలో పెద్ద ఎత్తున మహిళలు రైతులు యువకులు ఉత్సాహంగా పాల్గొని డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి ఉద్యమాన్ని హోరెత్తించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మన బాబు ఆధ్వర్యంలో కొంతమంది ప్రతినిధులు హైదరాబాదుకు వెళ్లి కలిసి వినతిపత్రం అందించారు.




ఇదిలా ఉండగా బుధవారం ఉదయం నిరాహార దీక్షను విరమించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ప్రభుత్వానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రజలకు ఉపయోగకరమైందని భావిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కేంద్రమైన కొడంగల్ లో పెట్టుకోవాలని, హుజురాబాద్ లో ప్రాజెక్టు పెట్టదల్చుకుంటే ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలి తప్ప, కరీంనగర్ వరంగల్ జిల్లాలకు సంబంధించిన చెత్తనంతా హుజురాబాద్ తెస్తామంటే ఊరుకునే సమస్య లేదని ఆయన తీవ్రంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ డంప్యాడ్ వ్యతిరేకంగా ఏర్పాటైన అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలోనే ఆందోళన కార్యక్రమాలు శాంతియుతంగా కొనసాగుతున్నాయని 17 రోజులుగా ప్రజలు అంబేద్కర్ చౌరస్తా వద్ద సంపద వర్గాలు ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వంలో ఎలాంటి చలనం రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన తాను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా వ్యతిరేకంగా ఏర్పాటుచే తలపెట్టిన డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో ఏర్పాటు కానివ్వనని ఆయన చెప్పారు. లక్షలకొద్దీ టన్నుల చెత్తను హుజురాబాద్ కు తీసుకువచ్చి హుజురాబాద్ ను సర్వనాశనం చేసే ప్రయత్నాన్ని ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని కోరారు. ఇంకా కొద్దిరోజులు వేచి చూస్తామని ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రానట్లయితే ఉద్యమాన్ని ఉధృతంగా మలుస్తామని వంటావార్పు జాతీయ రహదాల దిగ్బంధం లాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు కూడా వెనుకాడమని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన 2022 లో టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వచ్చిందని స్థానికంగా కొన్ని శక్తులు విష ప్రచారం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనలు తల సేకరణ చేసి ప్రభుత్వానికి పంపించిన జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పవతి ,2023 అక్టోబర్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్గా బదిలీపై వచ్చి విధుల్లో చేరితే డంపింగ్ యార్డ్ 2022 లోనే ప్రతిపాదనలు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొంతమంది పనిగట్టుకొని బదనాం చేసే పని మీద ఉన్నారని ఆయన విమర్శిస్తూ 2024 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు వచ్చిన ప్రభుత్వ జీవోలను దీక్షాశిబి రంలో చదివి వినిపించారు కాగా ఎమ్మెల్యే చేసిన ఒక్కరోజు నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున ప్రజల నుండి స్వచ్ఛందంగా మద్దతు లభించింది. పార్టీలకు అతీతంగా ఉగ్రవాదు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ట్రాక్టర్ల ద్వారా హుజురాబాద్ తరలివచ్చి ఎమ్మెల్యే చేసిన పిచ్చా శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ డంపింగ్ యార్డ్ను హుజురాబాద్ నుండి తరలించాలని డిమాండ్ చేశారు ఈ దీక్ష శిబిరంలో ఎమ్మెల్యే వెంటా 24 గంటలు ఈత వర్గాలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు)**

ఇందిరమ్మ ఇండ్లకు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ అధికారులను కోరారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ లను కోరారు. 2020 సంవత్సరం తర్వాత లేఅవుట్ లేకుండా అనధికార వెంచర్లలో పర్మిషన్లు ఇవ్వద్దని ప్రభుత్వం స్పష్టంగా జీవో తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనధికార లే ఔట్లలో ఇందిరమ్మ ఇండ్లకు పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్లాట్ కొనుగోలుదారుల మధ్య కొలతలలో వ్యత్యాసం ఉండడంతో గొడవలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఆరేపల్లి వద్ద 860 ఏ సర్వే నంబర్ లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కొలతల్లో తేడా ఉంటే సర్వేయర్ తో కొలిపించుకొని హద్దులు నిర్ణయించిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వాలన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాంటి సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రదేశాల్లో సెట్ బ్యాక్ లేకుండానే నిర్మిస్తున్నారని, భవిష్యత్తులో డ్రైనేజీ, రోడ్ల విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చి లబ్ధిదారులకు ఎటువంటి సమస్య లేకుండా చేయాలన్నారు.

## పుస్తె మట్టెలు అందజేత

**పాపన్నపేట/మెదక్,ఏప్రిల్ 8 ( ప్రజా తీర్పు ):**



కొత్తపల్లి గ్రామానికి చాకలి నర్సింలు మంజుల కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ పద్మ జగన్ బుధవారం వారికి పుస్తె మట్టెలు అందజేశారు. నాయకులు రామ కృష్ణ, దుర్గా దాస్, భూమేష్, కృష్ణ,దుర్గయ్య, యాదగిరి సిద్ధి రాములు, మల్లేశం, శ్రీను ఉన్నారు.



## సహాయ కార్యక్రమంతో ముందుకు అనురాగ్ విశ్వవిద్యాలయం

### యువకుడికి ల్యాప్టాప్ అందజేత

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 8**

అనురాగ్ విశ్వవిద్యాలయం తన సామాజిక బాధ్యత విభాగమైన సహాయ కార్యక్రమం ద్వారా అవసరంలో ఉన్న వారికి నిరంతరం సహాయం అందిస్తూ ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థిరమైన జీవనోపాధి సాధించేందుకు షీలా కొమరుమల్లు (యాకయ్య కొమరుమల్లు కుమారుడు)కు ఒక ల్యాప్టాప్‌ను అందజేసింది. షీలా కొమరుమల్లు ఆర్థికంగా బలహీన కుటుంబానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండి ప్రస్తుతం ఉపాధి లేకపోవడంతో కుటుంబం రోజువారీ అవసరాలను తీర్చుకోవడం కష్టసాధ్యంగా మారింది. అదనంగా, ఆయన శారీరక వైకల్యంతో బాధపడుతూ క్రమబద్ధమైన ఉపాధి అవకాశాలు పొందడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అన్ని ప్రతికూల పరిస్థితుల మధ్యనూ స్వయం ఆధారితంగా నిలబడి కుటుంబానికి మద్దతు ఇవ్వాలనే సంకల్పంతో షీలా నిరంతరం కృషి చేస్తున్నారు. స్వతంత్రంగా పని ప్రారంభించేందుకు ల్యాప్టాప్ ఎంతో ఉపయోగకరమని గుర్తించిన సహాయ కార్యక్రమం ఆయనకు ఈ సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా డా. జి. విష్ణుమూర్తి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం అనురాగ్ విశ్వవిద్యాలయం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సహాయ సమన్వయకర్తలు డా. నాగరాజు, అమితా మిశ్రా సమర్థవంతంగా నిర్వహించారు.

## చర్చలతోనే శాంతి స్థాపన

### కాల్పుల విరమణను స్వాగతించిన భారత్

అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ బుధవారం స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతిని నెలకొల్పేందుకు 'ఉద్రిక్తతల తగ్గింపు, చర్చలు, దౌత్యం' అవసరమని పిలుపునిచ్చింది. కాల్పుల విరమణ సమయంలో హొర్ముజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకల ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు కలుగవని తాము భావిస్తున్నట్టు తెలిపింది.

# గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

### పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య ఒ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ఐహీూ సూపర్డెంట్ సునీత,డిసిహెచ్ఎస్ శివదయాల్ హెల్త్ డిపార్ట్మెంట్ సీ ప్రొఫెసర్ నియర్ గైకాలజిస్ట్ రాజేశ్వరి, ప్రియ దర్శిని డాక్టర్ సృజన , డి. డబ్ల్యు. ఓ హేమ భార్గవి జడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివ దయాల్.,ప్రొఫెసర్స్ తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ , డిప్యూటీ డిఎంహెచ్వోలు., పోగ్రామ్ అధికారులు ,వైద్యాధికారులు,ఏ.ఎన్.యం.లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రైవేట్ మరియు ప్రభుత్వ ప్రసూతి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

- పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 8**



మహేశ్వరం నియోజకవర్గం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు (08-04-2026) పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. సెక్టర్ సబ్-ఇన్స్పెక్టర్ ( ఎస్సై), జెడ్ సిసి సభ్యులు, సైబర్ సింబా (సైబర్ సింబల్ ) సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా శ్రీరామ్ కాలనీ, మామిడిపల్లి మరియు తుక్కుగూడ ప్రాంతాల్లో బృందాలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్య పరిచారు. అలాగే, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించే అవగాహన కరపత్రాలను (పంపిహలెట్స్ ) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా, పోలీసులు వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు. ప్రధానంగా ఈ క్రింది జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నకిలీ లింకులు: గుర్తుతెలియని వ్యక్తులు పంపే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దు. బెదిరింపు లేదా మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఓటీపీ గోప్యత: మీ ఓటీపీ లు, పాస్వర్డ్లు లేదా బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదు.లి సోషల్ మీడియా: సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా 'సెక్స్టార్షన్' (సెకతోరషన్ ) కు దారితీసే వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. సురక్షిత బ్యాంకింగ్: ఆన్లైన్ బ్యాంకింగ్ లావాదేవీల కోసం ఎల్లప్పుడూ నమ్మకమైన మరియు సురక్షితమైన నెట్వర్క్లను మాత్రమే ఉపయోగించాలి. మోసపూరిత స్కామ్లు: ఉద్యోగాల పేరిట జరిగే మోసాలు (జాబ్ ఫ్రాడ్స్ ), లోన్ యాప్ స్కామ్లు మరియు ఇటీవల వినబడుతున్న "డిజిటల్ అరెస్ట్" స్కామ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసగాళ్లు సామాన్యులను ఏ విధంగా లక్ష్యంగా చేసుకుంటారో కొన్ని వాస్తవ ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే "గోల్డెన్ అవర్" (తొలి గంట)లోగా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలని లేదా హెల్ప్లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని సూచించారు. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి పౌరుడికి అవగాహన కల్పించే వరకు ఈ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ సిటీ.



## జూదంపై మెదక్ పోలీసుల ఉక్కుపాదం

- మాచవరం గ్రామంలో పేకాటపై దాడి
- ఏడుగురు అరెస్ట్, రూ.46,720 నగదు స్వాధీనం
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు):**

మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచవరం గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి ఏడుగురిని అరెస్ట్ చేశారు. గ్రామంలోని దేవినేని రమేష్ నివాసంలో జూదం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ఈ దాడి చేపట్టారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.46,720 నగదు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

## గుజరాత్ జిగేల్.. పరుగు తేడాతో ఢిల్లీపై ఉత్కంఠ విజయం




ఐపీఎల్లో మరో పోరు అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరి వరకు గెలుపు దోబూచులాడిన మ్యాచ్లో ఢిల్లీపై గుజరాత్దే పైచేయి అయ్యింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో గుజరాత్ ఒక పరుగు తేడాతో ఢిల్లీపై ఉత్కంఠ విజయం సాధించింది. టైటాన్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 209/8 స్కోరు చేసింది. ఓపెనర్ కేఎల్ రాహుల్(52 బంతుల్లో 92, 11ఫోర్లు, 4సిక్స్లు) అర్ధసెంచరీతో ఒంటరిపోరాటం చేయగా, ఆఖర్లో మిల్లర్(20 బంతుల్లో 41నాటౌట్, 3ఫోర్లు, 3సిక్స్లు) గెలుపు ప్రయత్నాలు ఫలించలేదు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన చివరి ఓవర్లో విజయానికి 13 పరుగులు అవసరమైన దశలో తొలి బంతిని ఫోర్ కొట్టిన నిగమ్ మరుసటి బంతికే ఔటయ్యాడు.



## సాయి మహాలక్ష్మి రైస్ మిల్ కాలుష్యం... కోళ్ల పడకల్ గ్రామంలో ప్రజల ఆగ్రహం

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 8**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం కేంద్రంలో కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సాయి మహాలక్ష్మి రైస్ మిల్ నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ మరియు విషవాయువుల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పొగ కారణంగా గ్రామంలో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా,రైస్ మిల్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో సమీప పంట పొలాల్లో పంటలు నాశనమయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో త్రాగునీరు కూడా కలుషితం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో సాయి మహాలక్ష్మి రైస్ మిల్పై పర్యావరణ పరిరక్షణ చట్టాలు మరియు గాలి కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సర్పంచ్ చేపంగి ప్రవీణ్ కి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట అనంత రెడ్డి,సంగెం భాస్కర్ గౌడ్,కుమ్మరిండ్ల శ్రీనివాస్,ఎలుకటి కృష్ణ,చేపంగి జంగయ్య,నందిగామ రవి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుకటి రఘుపతి,టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుకటి నరసింహ,బీజేపీ పార్టీ వార్డు సభ్యులు ఆవుల తరుణ్,మాజీ వార్డు సభ్యులు బండ బిక్షపతి,లక్ష్మీపతి గౌడ్, పడకంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

- బీటెక్ విద్యార్థులు సహా ముగ్గురు మృతి...
- ఆందోళనకు దిగిన కళాశాల విద్యార్థులు

**రంగాడ్డి, ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**



నగరంలోని సాగర్ రోడ్డు, హస్తినాపురం ప్రాంతంలో మంగళవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వచ్చిన ఒక కారు నియంత్రణ కోల్పోయి బైక్ను ఢీకొట్టడంతో పాటు రోడ్డు పై నడిచి వెళ్తున్న వ్యక్తిని కూడా బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బీటెక్ విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా, రోడ్డు పై నడిచి వెళ్తున్న మరో యువకుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. మృతులు మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించేలోపే వారు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. ప్రమాద వార్త తెలిసిన వెంటనే కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా చర్యలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి శాంతి ర్యాలీకి మద్దతు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 8**



ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి ముందు దివ్యాంగులకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను వెంటనే అమలు చేయాలని, మేనిఫెస్టో సాధన సమితి ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతి ర్యాలీని ఉదయం 10 గంటలకు నల్గొండ ఎక్స్ రోడ్డు మలక్పేట నుంచి ట్యాంక్ బండ్ వరకు నిర్వహించ తలపెట్టిన శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఓల్డ్ బోయిన్పల్లి లోని తన నివాసంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆయన్ను కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలంటూ తలపెట్టిన ఈ దివ్యాంగుల శాంతి ర్యాలీలో మీతో పాటు నేను పాల్గొని నడుస్తా.. దివ్యాంగులకు న్యాయం జరిగేలా చూస్తానని, తన పూర్తి సహకారం అందిస్తానని అందుకు తప్పకుండా తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి దివ్యాంగ నాయకులు మొరిగాడి నరసింహ్మా గౌడ్, మొక్క ఉపేందర్ గౌడ్, భాగం శ్రీనివాసరావు చౌదరి, మట్నడల సైదులు, మరుగుజ్జు మల్లేష్, మధు జితేందర్ శర్మ, శ్రీనివాసులు, హరినార్తిని శివశంకర్ తదితర సంఘాల నాయకులు, సామాజిక పింఛన్దారులు తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేట: నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా బిక్షపతి

**పాపన్నపేట /మెదక్, ఏప్రిల్ 8 ( ప్రజా తీర్పు ):**

పాపన్నపేట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా కొడపాక గ్రామానికి చెందిన ఎమ్.బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఏడుపాయలలోని ఓ వేడుక మందిరంలో జిల్లా అధ్యక్షుడు స్వామి నాయి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సంఘ సభ్యులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లాల బావి నీటి శౌర్యం అక్రమ వరి పంట సాగు

- నల్లాల బావి నుండి ఓ రైతు సొంత బావిలోకి నీటిని పంపింగ్, పసుపు తడిపంట డబు





**చెన్నారావుపేట, ఏప్రిల్ 8 (ప్రజా తీర్పు)**

చెన్నారావుపేట మండలం పరిధి ఖాదర్ పేట గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు యదేచ్ఛగా గ్రామానికి చెందిన నల్లాల బావి నీటిని సొంతానికి వాడుకుంటున్నారు. గ్రామంలో వేసవి కాలం నీటి ఎద్దడి ఉన్న గ్రామ ప్రజలకు మంచి నీటిని అందించాల్సిన ప్రజాప్రతినిధులు నీటిని గ్రామ సర్పంచ్ భర్త గూడ మహేందర్ వారి స్నేహితుడైన ఓ రైతు వరి పొలానికి నీరు ఇవ్వడం జరిగింది. గత వారం రోజుల నుండి నీళ్లు రాక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా నీటి శౌర్యం చేస్తున్నారు. ఇలాంటి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు.



## అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ ఎన్నిక

యువత ఏకగ్రీవ నిర్ణయం.కొత్త కమిటీకి బాధ్యతలు

**చెన్నారావుపేట ఏప్రిల్ 8 (ప్రజాతీర్పు)**

చెన్నారావుపేట పరిధిలోపాత మొగ్దుంపురం గ్రామంలో సోమవారం అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా అల్వాల శ్రీ పాల్, ప్రధాన కార్యదర్శిగా పరికి నవీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ నను మాస కరుణాకర్,ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, వార్డు మెంబర్ జన్ను రమేష్ ల ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గద్దె వద్ద యూత్ లోగో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా యువత ప్రగతి కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, ఎండి పెరోజ్, మాదాసి రాజేందర్, మాదాసు సునీల్, సుంకరి కత్తి, ఎస్.కె ఫిరోజ్, మాదాసి చింటు, అల్వాల కిక్కు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం కావలి దశరథ

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కావలి దశరథ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 8**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ.. చేతుల మీదుగా.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని చేన్న హరినాథ్ కి మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పెద్దపులి నాగారం గ్రామంలో.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేయడం జరిగిందన్నారు, కావలి దశరథ మాట్లాడుతూ... గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతూ.. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... గణపురం రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండి అన్వార్ వైస్ ప్రెసిడెంట్,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు గౌడ్,షేకర్ ఖాన్ ఎన్ఎస్ యుఐ మహేశ్వరం గాజులపల్లి నర్సింహా తోపాటు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020